విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TEL TEL 12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 14 జూన్ 2025 పేజీలు : 6 వేల : 2.00

## పాఠశాలల్లో ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం:సీఎం



తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని, డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి



**శంకరపట్నం:జూన్13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజాపూర్ గ్రామానికి చెందిన చింతిరెడ్డి లింగారెడ్డి (58) వ్యక్తిగత అవసరాల రీత్యా కేశవపట్నంకు వెళ్లి పని ముంగించుకొని తిరిగి ఇంటికి వెళుతున్నాడు. మొలంగూర్ కి చేరుకోగానే మొలంగూర్ గ్రామానికి చెందిన కనకం తిరుపతి అనే వ్యక్తి ఎదురుగా రావడంతో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో చింతిరెడ్డి లింగారెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది క్షతగాత్రుని అంబులెన్స్ లో తీసుకుని కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.


## విమానం ప్రాణమాదం నుండి బయటపడ్డ ఒకే ఒక్కడు
## పరామర్శించిన:ప్రధాని మోదీ



ఘోర విమానం ప్రాణమాదం నుండి బయటపడ్డ ఒకే ఒక్కడు. విమానంలో గాయపడిన వ్యక్తిని ప్రధాని నరేంద్ర మోడీ కలిసి విమాన ప్రమాదం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ విశ్వాస్ మాట్లాడుతూ విమానంలో నా సీటు ఉన్న భాగం భవనం కింది భాగాన్ని ఢీకొట్టి ఉంటుందని అన్నారు. పైభాగం మంటల్లో చిక్కుకుంది, చాలా మంది అక్కడే చిక్కుకుపోయారు. బహుశా నేను సీటుతో పాటు పడిపోయి ఉండవచ్చు. నేను ఎలాగోలా బయటపడగలిగాను. తన కళ్ళ ముందు ఇద్దరు ఎయిర్ హోస్టెస్‌లు, ఒక అంకుల్-ఆంటీ, అంతా కాలిపోతున్నారని రమేష్ అన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ప్రజలను కుదిపేసింది. అధిక వేగంతో టేకాఫ్ అవుతుండగా, విమానం నేరుగా ఆసుపత్రి హాస్టల్ భవనంపైకి దూసుకెళ్లింది. పెద్ద పేలుడు, మంటలు, పొగ మరియు అరుపులతో అందరూ షాక్ అయ్యారు. ఈ ప్రమాదంలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రాణాలతో బయటపడిన రమేష్ విశ్వాస్ కుమార్‌ను కలుసుకుని ఆయన క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. నా ముందు అంతా అయిపోయింది, నేను ఎలా బ్రతికాను..హాస్పిటల్ బెడ్ మీద ఉన్న విశ్వాస్ తన కళ్ల ముందు జరిగిన ఘోర ప్రమాదం గురించి వివరించాడు. విమానం రన్‌వే మీద వేగం పుంజుకోవడం ప్రారంభించిన వెంటనే, తనకు ఏదో వింతగా అనిపించిందని అతను చెప్పాడు. అకస్మాత్తుగా అంతా 5-10 సెకన్ల పాటు ఆగిపోయింది. నిశ్శబ్దం, ఆపై ఆకుపచ్చ మరియు తెలుపు లైట్లు వెలిగాయి. పైలట్ టేకాఫ్ కోసం తన వంతు కృషి చేసినట్లు అనిపించింది. ఆపై ఆ వేగం నేరుగా హాస్టల్ భవనం పైకి దూసుకెళ్లింది. విమానంలో నా సీటు ఉన్న భాగం భవనం కింది భాగాన్ని ఢీకొట్టి ఉంటుందని విశ్వాస్ చెప్పాడు. పై భాగం మంటల్లో చిక్కుకుంది, చాలా మంది అక్కడ చిక్కుకుపోయి ఉండవచ్చు. బహుశా నేను సీటుతో పాటు పడిపోయాను. ఏదో విధంగా నేను బయటకు రాగలిగాను. తలుపు విరిగిపోయింది, ముందు కొంత ఖాళీ స్థలం కనిపించింది, కాబట్టి నేను బయటకు రావడానికి ప్రయత్నించాను. అవతలి వైపు గోడ ఉందని, బహుశా ఎవరూ అక్కడి నుండి బయటకు రాలేరని ఆయన చెప్పారు. నా సోదరుడు కూడా నాతో ప్రయాణిస్తున్నాడు అని అన్నాడు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## మిషన్ భగీరథ పైపు లైన్ మరమ్మత్తులతో నీటి సరఫరాలో అంతరాయం




**జమ్మికుంట, జూన్ 13(మనవార్త)** జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్ మరమ్మతులు జరుగుతున్న సందర్భంగా తేదీ:14.06.2025 న హుజురాబాదు, జమ్మికుంట, ఇల్లంధకుంట, వీణవంక మరియు కమలాపూర్ మండలాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని,కావున ఈ అంతరాయం నకు జమ్మికుంట పట్టణ ప్రజలు సహకరించగలరు అని అన్నారు.

## హుజూరాబాద్ కాంగ్రెసులో ముదిరి పాకాన పడుతున్న వర్గ పోరు...

- చిలీ చిలీ గాలివానలా మారుతుంది...
- అంతర్గత విభేదాలు...పట్టించుకోని అధిష్టానం...!
- స్థానిక కార్యకర్తల్లో గందరగోళం...
- పార్టీ పెద్దలు ఎలా స్పందిస్తారో చూడాలి మరి..!



స్థానిక ఎన్నికల సమయం ముందు కాంగ్రెస్ కార్యకర్తల్లో అంతర్మదనం..!

**జమ్మికుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ నియోజకవర్గలో కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా వర్గ పోరు కొనసాగుతోంది. అది కాస్త చిలికి చిలికి గాలివానగా మారుతుంది. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రణవ్ బాబు వర్గం అని కొందరు, బలమూరి వెంకట్ వర్గం అని కొందరు కార్యకర్తలు కొనసాగుతున్నారు. సంక్రాంతికి హుజూరాబాద్ లో వెలసిన ఫ్లెక్సీలలో బలుమూరి వెంకట్ ఫోటో వుంది ప్రణవ్ బాబు ఫోటో లేకపోవడంతో ప్రణవ్ బాబు వర్గం అని కొందరు ఫ్లెక్సీలను చింపివేశారు. అది కాస్తా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు వరకు వెళ్లింది. అది కాస్త సద్దుమనిన కొన్ని రోజుల తరువాత ఇళ్ళందకుంట మండల కేంద్రంలో సోషల్ మీడియా కు సంబంధించిన విషయంలో ప్రణవ్,వెంకట్ వర్గం అంటూ కుమ్ములాడుకున్నారు. ఒకరికి బలమైన గాయాలు అయ్యాయి. ఆ సంఘటన మాసి పోకముందే జమ్మికుంటలో మరో సంఘటన చోటుచేసుకుంది. జమ్మికుంట పట్టణ మాజి అధ్యక్షుడు కాంగ్రెసు పార్టీ సినియర్ నాయకుడు మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన కసుబోజుల వెంకన్న పై అదే ప్రాంతానికి కి చెందిన సీనియర్ నాయకుడు దేశిని కోటి అర్ధరాత్రి దాడి చేసి తీవ్రంగా గాయపరచాగా తల పగిలి కుట్లు పడ్డాయి. పోలిస్ స్టేషన్లో కేసు నమోదైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పార్టి నాయకులు కార్యకర్తలు అనేక ఉద్యమాలు చేసి ఎట్టకేలకు ప్రజల అభిమానంతో పార్టి అధికారంలోకి వచింది. ప్రజా పాలన పేరుతో ప్రజలకు పాలన అందిస్తున్న సమయంలో హుజూరాబాద్ నియోజకవర్గం లో వర్గపోరు కొనసాగుతుంది. సీనియర్ కార్యకర్తలను విస్మరిస్తున్నారని అంతర్గతంగా కొందరు మదనపడుతున్నారు. పార్టి కోసం పనిసేస్తూ పార్టీనే నమ్మిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. వాటిని నివారించడానికి మంత్రులు నాయకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కానీ నియోజక వర్గంలో వర్గపోరు కొనసాగుతుంది. త్వరలో పంచాయితీ,మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి అధిష్ఠానం సన్నాహకాలు చేస్తుంది. ఎన్నికలలో పోటీకి దిగనున్న ఆశావహులు ప్రజల మధ్య వుంటూ,ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రెండు వర్గాలుగా చీలిపోయారు. ఇది కొందరు నాయకులు కార్యకర్తలు పోటీలో పాల్గొంటే గెలవమేమో అనే అనుమానాలతో అంతరగా కుమ్ములాటలు పాల్పడుతున్నారు అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇది కాస్త చిలికి చిలికి గాలివానగా మారుతుంది. ముదిరి పాకాన పడుతుంది. కలివాన సునామీలా మరకమిందే గొడవలకుగల బలమైన కారణాలు, అంతరగ కుమ్ములాటలు,మదనపడుతన్న కార్యకర్తలను అధిష్ఠానం సంప్రదించి నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని లేకుంటే అభయ హస్తం కాస్త భయం హస్తం లా మారుతుందని నియోజక వర్గ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఈ కుమ్ములాటలకు, వర్గ పోరుకు తెర దించి, కార్యకర్తల తో అధిష్ఠానం చర్చలు జరుపుతుందో లేకా పట్టింపు లేనట్లు చూస్తూ వుంటుందో వేచి చూడాలి.





## సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ...




**వేములవాడ, జూన్ 13 ( మన వార్త ప్రతినిధి)** సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో రగుడు ఎల్లమ్మ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లాడుతూ రోడ్డుపై నడుపుతున్న వాహనాలు ప్రతి ఒక్కరు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని అనుకోని ప్రమాదం ఎదురైతే హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదం నుండి కొంతమేర ఉపశమనం పొందవచ్చు అని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ నూతన కార్యవర్గం నియామకం



**జహీరాబాద్, జూన్ 13 (మన వార్త):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ బిజెపి నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు పట్టణ అధ్యక్షులు సంతోష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ పట్టణ ఉపాధ్యక్షులుగా నీలేష్ పాలింకర్, కర్కాం నాగేందర్, శివపూజ శ్రీకాంత్, గడ్డం శ్రీధర్, ప్రధాన కార్యదర్శులుగా బొగ్గుల సంతోష్, కె శోభారాణి, కార్యదర్శులుగా కుసుమ్ వైష్ణవ్, ప్రీతి ఓజా, వడ్డే కృష్ణ, యం బస్వరాజ్, అప్పం రమేష్ లను నియమించి నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో జరిగే జహీరాబాద్ పురపాలక సంఘం ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చెయ్యాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జహీరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి నౌబాద్ జగన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుధీర్ భండారి, బక్కయ్య గుప్త పాల్గొన్నారు.

## ఐక్యవేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ కి ఘనంగా సన్మానం..



**వేములవాడ , జూన్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాష్ట్ర విద్య వంతుల ఐక్యవేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరి యాదవ్ శుక్రవారం రోజున వేములవాడకు విచ్చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నియోజకవర్ అధ్యక్షుడు మొగిలి కర్ణాకర్ మండల అధ్యక్షుడు పార్వతి మహేష్, బండారి గవాస్కర్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి..



**మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 13 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి,కలెక్టర్కు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, జిల్లారెవెన్యూ అధికారిణి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు వేదోచ్చరణ మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీఓలు, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 13 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**
మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి మల్కాజ్గిరి నియోజకవర్గ ఆలయ కమిటీల సభ్యులు ఆషాడమాసం బోనాలకు ప్రత్యేక నిధులు ఇప్పించాలని వినతి పత్రాలను అందజేశారు. అందుకు గాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జేఏసీ వెంకన్న,శ్రీనివాస్ రెడ్డి,ఫరీద్,జెకె సాయి గౌడ్,బాలకృష్ణ,శంకర్, శ్రీనివాస్,గణేష్,వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు దొంగలు కలిశారు – దొంగ పిర్యాదులు చేశారు



**– తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపణ**

**జగిత్యాల జిల్లా: జూన్ 13 బుగ్గారం : మన వార్త ప్రతినిధి (తొవిటి వెంకటస్వామి)**
ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకున్న దొంగలు అంతా కలిసి తనపై తప్పుడు ఆరోపణలతో దొంగ పిర్యాదులు చేయించారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామానికి చెందిన నిరుపేద దళిత వృద్ధుడు నక్క రాజలింగు కు మద్యం త్రాగించి, మాయ మాటలు చెప్పి తప్పుడు, అసత్యపు ఆరోపణలతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనపై పిర్యాదు చేయించారని ఆయన వివరించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం, భూ కబ్జాలు, అక్రమ కట్టడాలు, ఇతర అవినీతి, అక్రమాలను బయట పెట్టినందుకే కుట్ర పూరితంగా తనపై తప్పుడు ఆరోపణలతో నక్క రాజలింగును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. నక్క రాజలింగుకు జరిగిన అన్యాయంపై చట్టబద్ధంగా, భారత రాజ్యాంగ బద్దంగా ధర్మంగాన్యాయ పోరాటం జరుగుతుందని వివరించారు. ఆ పోరాటంలో ఫలించే విజయం ద్వారా నక్క రాజలింగు చేకూరే సుమారు రూ. 8,40,000 ఎనిమిది లక్షల నలభై వేల రూపాయల లబ్ధిని చెడగొట్టేందుకే ఈ దోపిడీ దారులు కుట్రలు పన్నారని ఆరోపించారు. ఈ దోపిడీ దొంగల్లోని ఒక వ్యక్తే గతంలో కుట్రతో నక్క రాజలింగు కు చెందిన 14 గుంటల భూమిని అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డుల్లో తొలగించి ఇతరుల పేరున నమోదు చేయించి రాజకీయంగా లబ్ధి పొందినట్లు తెలిసిందన్నారు. త్వరలోనే ఈ దోపిడీ దారుల, దోపిడీ దొంగల నిజ స్వరూపం కూడా బయట పడబోతుందని, వీరివల్ల ఎంతమందికి, ఎంత నష్టం జరిగిందో... బుగ్గారం గ్రామానికి, గ్రామ ప్రజలకు, పేదలకు, దళితులకు కూడా ఈ దోపిడీ దారుల వలన కలిగిన కష్టాలు, నష్టాలు, నిలిచి పోయిన అభివృద్ధి, వీరు అడ్డుకున్న లబ్ధి, అన్ని వివరాలతో తగిన ఆధారాలతో సహా బయట పెడుతామని చుక్క గంగారెడ్డి తెలిపారు. ప్రజలు అందరినీ, అన్నింటినీ ఎప్పటి కప్పుడు గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలే ఈ దోపిడీ దొంగలకు తగిన గుణ పాఠం చెప్పి తీరుతారని చుక్క గంగారెడ్డి హితవు పలికారు.

## రాజన్న దర్శించుకున్న నూతనంగా ఇంచార్జి ఈఓ గా బాధ్యతలు చేపట్టిన ఆర్ డి ఓ రాధభాయ్..



**వేములవాడ , జూన్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి ని బదిలీ చేసిన నేపథ్యంలో వేములవాడ ఆర్ డి ఓ గా విధులు నిర్వహిస్తున్న రాధభాయ్ ని రాజన్న ఆలయ ఇంచార్జి ఈఓ గా ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్వామి వారిని దర్శించుకుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాచనం చేసినారు .ఆలయ ఏ ఈ ఓ బి.శ్రీనివాస్ ఆర్ డిఓ రాధభాయ్ కి శేషవస్త్రం అందజేసి లడ్డు ప్రసాదం ఇచ్చారు.

## విమాన ప్రమాదం హృదయ విదారక విపత్తు,తీవ్ర ,బాధాకరం,ప్రమాద ఘటన దూరదృష్టకరం...



**పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా,**
**వేములవాడ , జూన్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
అహ్మదాబాధ్ సర్దార్ వల్లభాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి నిన్న లండన్ కు బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకావ్ అయిన 2 నిముషాలకే ప్రమాదానికి గురి కావడం.దురదృష్టకరమని,నిన్న మధ్యాన్నము జరిగిన ఈ దుర్ఘటనలో 240 మంది విమాన ప్రయాణికులతో సహా, మెడికల్ విద్యార్థులు,ఇతరులు మొత్తం సుమారు 265 మంది మరణించడం చాల బాధాకరమని,దురదృష్టకరమని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ విచారాన్ని వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థులు మధ్యాన్నము హాస్టల్లో భోజనం చేస్తున్న సమయంలో విమానం తొక బాగం భవనంలోకి చొచ్చుక పోయి భవనము కూలడంతో,అట్టి ప్రమాదంలో కొంత మంది వైద్య విద్యార్థులతో పాటుగా మరికొందరు స్థానికులు అక్కడి కక్కడనే చనిపోవడం,కొందరు గల్లంతవ్వడం, కొంత మంది గాయపడడం,అందులో కొందరు సీరియస్ గా ఉండడం వంటి సంఘటన జరుగడం దురదృష్టకరమని నరేందర్ అన్నారు. విమాన ప్రమాద దుర్ఘటన చాల దూరదృష్టకరమని,దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని,ఆప్తులను కోల్పోయి శోకతప్త హృదయులైన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,విమాన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నరేందర్ ఘన నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా నిలవాలని,భవిష్యత్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన జాగ్రత్తలు గైకొనాలని పొలాస నరేందర్ ప్రభుత్వాలను కోరారు.

## గ్రామీణ ప్రాంతాలలో వసతులు లేని పాఠశాలను ఎంచుకొని వసతులు కల్పిస్తాం...



**వి ఎస్ టి పరిశ్రమ చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ అమిత్ అరోరా**
**చిన్న శంకరంపేట**
**జూన్ 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం వసతులు లేని పాఠశాలను అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తామని వి ఎస్ టి ఇండస్ట్రీస్ చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ అమిత్ ఆరోరా అన్నారు, చిన్న శంకరంపేట మండలంలోని సూరారం గ్రామంలో వి ఎస్ టి పరిశ్రమ ఆర్థిక సహకారంతో హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 70 లక్షల రూపాయలు వెచ్చించి మూడు అదనపు తరగతి గదులతో పాటు విద్యార్థులకు టాయిలెట్స్, వాటర్ ప్లాంట్ ను నిర్మించారు, పాఠశాల శిథిలావస్థలో ఉన్నదని పాఠశాల పరిస్థితులను ప్రధాన ఉపాధ్యాయుడు సాయి రెడ్డి పరిశ్రమ వారికి సూచించి అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం సహకరించాలని కోరడంతో స్పందించిన పరిశ్రమ యాజమాన్యం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాఠశాల అదనపు తరగతిలు నిర్మించారు, పాఠశాల పునః ప్రారంభం కావడం తో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నేడు పరిశ్రమ యాజమాన్యం నూతన భవనాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యాన్ని మరియు హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు, పాఠశాల ప్రారంభోత్సవానికి వచ్చిన పరిశ్రమ ప్రతినిధులను విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు, అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు, పాఠశాల సమస్యలపై మరో రెండు అదనపు తరగతులు కావాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి కంపెనీ యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు, గ్రామంలోని ప్రాథమిక పాఠశాల కు అదనపు తరగతి గదులు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంపెనీ యాజమాన్యాన్ని కోరారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి కంపెనీ ప్రతినిధి అమిత్ ఆరోరా మాట్లాడుతూ పాఠశాల సమస్యలపై యాజమాన్యంకు సూచించిన వెంటనే అదనపు తరగతి గదులు కావాలని కోరడంతో స్పందించిన యాజమాన్యం తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటారని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడితే గ్రామాలలో ప్రతి ఒక్కరు చదువుకునేందుకు అవకాశం ఉ ంటుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆయన కోరారు, సమస్యలపై కంపెనీ యాజమాన్యంను కోరడంతో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను కూల్చివేసి నూతన పాఠశాలను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు, ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు డాక్టర్లు గాను ఇంజనీర్లుగాను మంచి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా ఎదగాలని వారు కోరారూ, ఈ కార్యక్రమంలో వి ఎస్ టి ఇండస్ట్రీస్ ప్రతినిధులు అమిత్ అరోరా, అనీష్ గుప్తా, ఈఎఫ్ శాంతి, కార్తీక్ చింత పల్లి, రౌండ్ టేబుల్ చారి ట్రబుల్ ట్రస్ట్ సభ్యులు మక్సుద్ అహ్మద్, మాధవరెడ్డి చైతన్య చిన్నం, హర్షిత్ సెట్, లోకేశ్వర్ రెడ్డి, అఖిల్ దండు, తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రత్యేక అధికారి తులసిరాం, పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, నాయకులు చంద్రయ్య, శ్రీనివాస్, దుర్గపతి, రాజ్ కుమార్ గౌడ్, మల్లేశా, అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి:జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు




**వార్షిక తనిఖీల్లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గారు**
**గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
**సారంగాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు , సిబ్బంది పనితీరు భేష్**
**జగిత్యాల జిల్లా: జూన్ 13 మన వార్త ప్రతినిధి (తొవిటి వెంకటస్వామి)**
ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ముందుగా 1993 సంవత్సరంలో సారంగాపూర్ మండలం బట్టపల్లి పోతార, నేరెళ్ల మధ్యదారిలో రోడ్డు పై మావోయిస్టులు అమర్చిన మందు పాత్రర పేలి అమరుడైన కానిస్టేబుల్ రాజయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సారంగాపూర్ ఎస్.ఐ లు దత్తాద్రి, సదకర్, కుమారస్వామి, సుధీర్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల పోలవరంలో అక్షరాభ్యాసం మహోత్సవం



**(బూర్గంపహాడ్/మనవార్త, 13, జూన్ 25)**
బూర్గంపాడు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలవరం గ్రామ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస వేడుక ప్రధానోపాధ్యాయురాలు ఉమా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరికీ పలకలు ,బలపాలతో పాటు పండ్లు ,స్వీట్లు అందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురా లు ఉమా మాట్లాడుతూచిన్నారి చేతిలో అక్షరాన్ని పట్టించడం ఒక పుణ్య కార్యమని విద్యా బీజాన్ని నాటే ఈ వేడుక చిన్నారి భవిష్యత్తుకి మార్గదర్శకమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలోఉ పాధ్యాయురాలు శిరీష,ఏ ఏ పి సి చైర్ పర్సన్ చిలకమ్మ,అంగన్వాడి టీచర్ సుశీల మహిళా సంఘ సభ్యులు, ఆశా వర్కర్లు, తల్లిదండ్రులుపాల్గొన్నారు. ఏ ఏ పి సి చైర్ పర్సన్ చిలకమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఈ తరహా కార్యక్రమాలు పిల్లల్లో విద్యాపై ఆసక్తిని పెంపొందిస్తాయని, పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కైన జిల్లా విద్యాశాఖ అధికారులు



**పర్యవేక్షణ నిల్... కమిషన్లు ఫుల్**

**ధరావత్ నరేష్ నాయక్ జిల్లా అధ్యక్షులు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 13 (మన వార్త ప్రతినిధి)**

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన జిల్లా కార్యవర్గ సమావేశం లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిందిఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ప్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ రమేష్ నాయక్ కిషన్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు నోట్ బుక్కుల పంపిణీ



**జగిత్యాల జిల్లా జూన్ 13 మన వార్త ప్రతినిధి (తొవిటి వెంకటస్వామి)**

మల్లాపూర్ మండలం పాతదాంరాజ్ పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సమదుస్తులు, పాఠ్యపుస్తకాలు అలాగే నోట్ బుక్కుల పంపిణీకి ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఉచితంగా ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అలాగే నోట్ బుక్కుల ను అందజేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మామిడాల గంగాధర్,మైదాసు శ్రీనివాస్, కొత్తూరి గంగారెడ్డి,ఇప్పపెల్లి గణేష్,సుతారి రాజేందర్,గోపిడి నరేష్,మొగిలి రాజేందర్,ఏగ్యారపు నరేష్ ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి దీపం ఇల్లాలు మహిళల ఆరోగ్యమే ఇంటి ఆరోగ్యం..



**లి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):**

ఇంటికి దీపం ఇల్లాలు మహిళల ఆరోగ్యమే ఇంటికి ఆరోగ్యం అని మున్సిపల్ కమిషనర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సి.డి.ఏం.ఎ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మహిళలకు, పారిశుద్య కార్మికులకు పాత మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ వో చందు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, మెప్మా జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీవాణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపులో ప్రతి మహిళ, పారిశుద్య కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ వైద్య పరీక్షలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపు ఉదయం నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద పెద్ద పట్టణంలోని ఆసుపత్రిలో వేలాది రూపాయలు వెచ్చించి ఓపికగా ఉంటారు. అదేవిధంగా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులో ప్రతి ఒక్కరు ఓపికగా ఉండి వైద్య పరీక్షలు నిర్వహించి ముందుకు తీసుకొని వెళ్ళాలన్నారు. మన ఆరోగ్యం మన ఓపిక అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటి డి.ఎం. అండ్ హెచ్ వో చందు మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని మహిళా వైద్యులతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి వ్యాధిని అరికట్టాలన్నారు. ఈ వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మహిళలో అధిక మరణాలు రొమ్ము క్యాన్సర్, ఎముకల క్యాన్సర్ లతో సంభవిస్తున్నాయన్నారు. వాటిని ముందుగా పరీక్షలు నిర్వహించి, చిన్న గాయం ఉన్న పరీక్షలు నిర్వహించుకుని, వచ్చే వ్యాధులను అరికట్టాలన్నారు. వైద్యులకు ఎటువంటి మొహమాటం లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్యం ఇంటికి రక్షణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన, వైద్యులు హిమబిందు, మహోన్నత పటేల్, కంటి వైద్యులు జలధర్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ రచన, అరుణల, మెప్మా సి.ఎల్ అర్పిలు మంజుల, జ్యోతి, ఏ. ఎన్ఏం లు రజిత, మంజుల, రాధ, సాజిద, కవిత మెప్మా అర్పిలు, సంఘ సభ్యులు, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## మహిళను హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు ఒక్కరికీ 15000 వేల రూపాయలు జరిమాన...

**జగిత్యాల జిల్లా: జూన్ 13 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తేదీ 08-06-2022 రోజున మొరపల్లి గ్రామ శివారులో గల చెరువులో ఎవరో గుర్తు తెలియని మహిళ అనుమాదాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నది అనే గ్రామ సెక్రెటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ అనుమానాస్పద మహిళ మృతి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును అప్పటి సీ.ఐ కృష్ణ కుమార్ గారు దర్యాప్తు చేయడం చేయగా సదరు మహిళ పేరు అంజలి గ్రామము తాటిపల్లి మండలం మల్యాల గా గుర్తించడం జరిగింది. ఈ యొక్క కేసు ను మరింత లోతుగా విచారణ చేయగా అంజలి యొక్క మానసిక ఆరోగ్యం బాగా లేక ఆమె యొక్క భర్త అయిన కోట్ల రాజశేఖర్ చాలా ఆసుపత్రులు తిరిగి ఎక్కడ కూడా ఆరోగ్యం నయం కాకపోగా అతను మానసిక ఒత్తిడికి గురై తన యొక్క భార్యను చంపడం వల్ల తాను సంతోషంగా ఉండవచ్చని పథకం ప్రకారం అతని స్నేహితుడైన అడువాలు నరేష్ ను సంప్రదించి వారు ఇద్దరు కలిసి మోరపల్లి గ్రామ శివారులో గల చెరువు దగ్గరికి తేదీ 07-06-2022 రోజున అంజలిని తీసుకొని వెళ్లి పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోసి చెరువులో పడేయడం జరిగింది.కేసు ను దర్యాప్తు చేసిన పోలీసులు ఈ యొక్క నేరం చేసిన నిందితులు అయన కోట్ల రాజశేఖర్, వయస్సు 33 సంవత్సరాలు,అడువాలు నరేష్ వయస్సు 27 సంవత్సరాలు, అను ఇద్దరని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి శ్రీ ఎస్. నారాయణ 1ర ాూ౦ఎం౦శ్రీ. ఐఅర్‌తీఅష్ ఒ హావం౦అశీఅం జీబఎస్త్రవ, ఝీుస్త్రేఘుశ్రీ గారు ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు పాటు ఒక్కరికీ 15000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

## అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాదులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి,జూన్13(మన వార్త)** అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాదులాంటివని సిడిపిఓ భారతి తెలిపారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని తీర్మాలయాపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం నాడు సందర్శించి అమ్మమాట అంగన్వాడి బాటను నిర్వహించారు.రికార్డులను పరిశీలించి పలు అంశాలపై అవగాహనకల్పించారు.బాలింతలు,గర్భిణీలు,తల్లిదండ్రులకు అందించే పోషకాహారం పై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో నమోదు చేయించాలని తల్లితండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి యశోద,అంగన్వాడీ టీచర్లు రాధ,పద్మ,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి రుణపడి ఉంటాం



**జగిత్యాల జిల్లా జూన్ 13 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)** బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆనందం వ్యక్తం చేశారు ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నిరుపేద కుటుంబానికి ప్రభుత్వము అందించే సహాయం చాలా అనందంగా ఉందని లబ్ది దారులు అన్నారు గతంలో ఉన్న ప్రభుత్వము గడిచిన 10సంవత్సరాల కాలం లో ఇలాంటి సంక్షేమ పథకాలు ఏవి కూడా మాలాంటి పేదలకు అందలేదు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తాండ్ర అశోక్ రావు కుంట మహేష్ గజ్జేల లక్ష్మణ్ గజ్జేల విజయ్ నాయకులు పాల్గొన్నారు..

## భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం...



**రైతన్నలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కరమవుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం రోజు భువనగిరి మండలం పెంచికల్ పహాడ్ గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సులో పాల్గొని భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. భూ భారతి రెవిన్యూ సదస్సులో రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025 , రెవెన్యూ గ్రామసభల పై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించు కునేందుకు ఈ సదస్సులను పక్కాగా వినియోగించు కోవాలన్నారు. అధికారులు పహానీ లతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు. భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ లు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం....




**లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్.**

**హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి గార్డెన్స్ లో శుక్రవారం రోజు 717 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూపేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం అని గత కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంగా ఇందిరమ్మ ఇండ్ల మజూరు పత్రాలు పంపిణీ జరుగితుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్సలు బాగా లేకపోయినా , ప్రతినెల వడ్డీ , అసలు రూ. 6,500 కోట్లు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు , సన్నబియ్యం అందజేస్తున్నామన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విదంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. నియోజకవర్గానికి హెచ్ఎండిఏ నిధుల 56 కోట్లు మంజూరు అయ్యాయని బీబీనగర్ కు 16 కోట్ల రూపాయలతో పనులు ప్రారంబిస్తామన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో తెచ్చిన నిధులు ఇప్పుడు కేవలం 18 నెలలలో తీసుకొచ్చామన్నారు.భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ , పట్టోల శ్యామ్ గౌడ్ , గూడూరు గడ్డం బాల్ రెడ్డి , గోలి నరేందర్ నాయకులు కార్యకర్తలు , ప్రజా ప్రతినిధులు , అధికారులు , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలి...



**బీద విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.**

**కళాశాల ప్రిన్సిపల్స్ తో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సమీక్ష.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను మెరుగు పరచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఆదేశించారు. బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. శుక్రవారం రోజు కలెక్టరేట్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కళాశాల ప్రిన్సిపల్స్ తో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల వారిగా ఇచ్చిన అడ్మిషన్ల టార్గెట్ ను ఎన్ని అడ్మిషన్లు వచ్చాయని సమీక్షించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విదార్థి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం అందిస్తున్న సకల సౌకర్యాల , బోధన గురించి తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. విద్యార్థులు ఒక ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా పేద విద్యార్థులకు లెక్చరర్ మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు. టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలిచి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ సమీక్షలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి , కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## జాతీయ బాలకార్మికుల నిర్మూలన దినోత్సవ ర్యాలీ....





**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా శిశు , దివ్యాంగుల , వయో వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటలకు భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవ ర్యాలీ జెండా ఊపి ప్రారంబించారు. బాలకార్మిక నిర్మూలన దినోత్సవానికి సంబంధించిన పోస్టర్స్ మరియు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ బాల కార్మిక చట్టాలు కర్మగారాల ఫ్యాక్టరీ , హోటల్స్ , కిరాణషాపులు , ఇటుకబట్టీలు , కోళ్ల ఫారాలలో 18 సంవత్సరాల లోపు బాలలను పనులలో పెట్టుకున్నట్లయితే యాజమనులపై కేసులు నమోదు అవుతాయని...ఒకవేళ పనిలో పెట్టుకున్నట్లయితే 2 సంవత్సరాల జైలు శిక్ష , 50 వేల రుపాయాల జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామాలలో , పట్టణాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాల గురించి అవగాహన కార్యక్రమాలు జరిపించాలన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు ర్యాలీలో పాల్గొని షాపు యజమానులు బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి , డిఐఈఓ రమణీ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి , సిడీపిఓ శైలజ , ఏఎల్ఓ మోయిజుద్దీన్ , జిల్లా బాలల పరిరక్షణ విభాగం , సఖీ విభాగం డి ఎల్ ఎస్ ఏ సిబ్బంధి , జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి , స్కోప్ ఎన్ జి ఓ , అంగన్వాడీ టీచర్లు , విద్యాశాఖ సిబ్బంధి విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ..



**భక్తులకు గోపుష్ట దర్శన భాగ్యం..శ్రీనివాసుడి నిత్య కల్యాణ మహోత్సవం.**

**స్వర్ణగిరీశున్ని తిరువీధి ఉత్సవం..బంగారు ఉయ్యాలపై వెంకన్న స్వామి దర్శనం.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. వేసవి సెలవులు కావడంతో స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల తాకిడి మరింత ఎక్కువైనందున భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చిన్నపిల్లలకు వృద్ధులకు త్రాగునీటి ఏర్పాట్లు , చలువ పందిళ్ళు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే వందలాది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని మహా మంగళ హారతులను సమర్పించారు..అనంతరం భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించుకుని ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## పలువురు మంత్రులను కలిసిన ప్రభుత్వ విప్....



**ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను అలాగే నూతనంగా నియామకమైన షెడ్యూల్ కులాల అభివృద్ధి గిరిజన సంక్షేమం మైనార్టీల సంక్షేమం , ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా కలసి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగా గొల్ల కురుమల జనాభా ప్రకారం గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో జరగబోయే అభివృద్ధి పనులు , పలు సమస్యలపై ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మంత్రులతో కలిసి చర్చించారు.

## వల్లభాపూర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**చేగుంట, జూన్ 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా, చేగుంట మండలం వల్లబాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో నూతనంగా విద్యా సంవత్సరంలోకి అడుగిడిన ఒకటవ తరగతి విద్యార్ధులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసాన్ని ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, అంగన్వాడి టీచర్ శోభ, ఏఏపిసి సభ్యులు, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతనంగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు పలక బలపం అందించి అక్షరాలను దిద్దించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రభుత్వం పాఠశాలలకు కల్పించే అన్ని మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాచపల్లి పాఠశాలలో బడిబాట కార్యక్రమం..




**జమ్మికుంట/ ఇళ్ళందకుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):**

శుక్రవారం రోజునమండలం రాచపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మండల విద్యాధికారి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి విద్యార్థుల మరియు తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల విద్యాధికారి కే. రాములు మాట్లాడుతూ వేసవి సెలవుల తరవాత తిరిగి పాఠశాల ప్రారంభమైనదని మీ పిల్లలందరినీ మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని మరియు విద్యార్థులకు ఉచిత దుస్తులు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనము, డిజిటల్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డు పైన విద్యార్థులకు పాఠ్యాంశాలు బోడిస్తూ మెరుగైన వైద్య అందిస్తున్నామని చెప్పారు. అలాగే మన పాఠశాలలో కంప్యూటర్ విద్య, బాలికలకు ఆత్మ రక్షణకై కరాటే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. రాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె రామిరెడ్డి, మరియు ఉపాధ్యాయులు వేణుగోపాల చారి, రమాదేవి,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ విద్యా సంవత్సరం నుండైనా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ ఇస్తారా!



**హనుమకొండ జూన్13(మనవార్త ప్రతినిధి):**ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకి ఈ విద్యా సంవత్సరం నుండైనా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ విద్యార్థులకి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి విద్యా సంవత్సరంలో బిసి విద్యార్థులకి పూర్తి ఫీజులు చెల్లించలేదు కనీసం ఈ విద్యా సంవత్సరం నుండైనా ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకి ర్యాంక్ తో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బిసి విద్యార్థులకి కేవలం 35 వేల రూపాయల ఫీజులను మాత్రమే ప్రభుత్వం చెల్లించట వలన బీసీ విద్యార్థులకు ఫీజుల చెల్లింపు ఆర్థిక భారంగా మారింది. పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం ద్వారా బీసీ విద్యార్థుల లబ్ధిదారుల సంఖ్యను కూడా పెంచకుండా బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డాక్టర్ ఆలుగోజు శ్రీలత,డాక్టర్ సునీత,డాక్టర్ సతీష్,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ తండు నాగయ్య, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..



**ఇల్లంతకుంట జూన్ 13 (మన వార్త ప్రతినిధి):**

కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఇల్లంతకుంట మండలంలోని జంగంరెడ్డి పల్లె గ్రామంలో గురువారం రోజున సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం జంగంరెడ్డి పల్లె గ్రామానికి చెందిన పందుగ చక్రపాణి (43) అనే వ్యక్తి గత కొంతకాలంగా తన భార్యతో,తల్లితో విభేదాలు నడుస్తున్నాయని పలుమార్లు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగినాయి అని కుటుంబ కలహాలతో కలత చెంది గురువారం రోజున సాయంత్రం గడ్డి మందు తాగాడు. గమనించిన బంధువులు హుటాహుటిన కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ ఆస్పత్రిలోనే చక్రపాణి మృతి చెందడం జరిగింది. మృతుడికి ఒక 10 సంవత్సరాల వయసు గల కూతురు ఉన్నదని తెలిపారు. మృతుడి అన్న అయినా పండుగ అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేయుచున్నామని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలియజేశారు.

## మహిళా కమిషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన రామారావు..



**జమ్మికుంట/ఇల్లంతకుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):**

మహిళా కమిషన్ చైర్మన్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇల్లంతకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు. హైదరాబాదులో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క చిత్రపటం లడ్డు మరియు స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిళా కమిషన్ చైర్మన్ ని ఒకసారి దేవస్థాన దర్శనం కోసం రావాల్సిందిగా కోరడం కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోడిశాల పరమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఎండీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన సేవలు అందించాలి ...



**గంభీరావుపేట. జూన్ 13 మన వార్త ప్రతినిధి.**

అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని గంభీరావుపేట మండలం లోని లింగన్నపేట సెక్టార్లలో జరిగిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగన్నపేట గ్రామంలో సెంటర్ వారీగా అంగన్వాడీ టీచర్ల యొక్క ప్రగతిని పరిశీలించారు. అలాగే మండలం లో చాలామంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని వారందరినీ నమోదు చేయించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు అలాగే కలెక్టర్ సందీప్ కుమార్ జా ఐఏఎస్ అంగన్వాడీ కేంద్రాలకు భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలోకి రావడం వలన పిల్లలకి నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని గుర్తు చేశారు. అలాగే ప్రతిరోజు ఆయమ్మ లేదా టీచరు ఇంటి వద్దకు పిల్లల్ని తీసుకురావడం తీసుకువెళ్లడం, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య ఆంగ్ల మాధ్యమం లో అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పెరుగుదల పర్యవేక్షణ చేయడము శారీరక లోపాలను మానసిక లోపాలను గుర్తించడము కూడా జరుగుతుందని తెలిపారు అలాగే పోషకాహార లోపం ఉంటే దాన్ని సరి చేయడానికి ప్రత్యేక బాలామృతం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు... కావున ఇట్టి విషయాన్ని ప్రజలందరికీ తెలియజేసి అనవసరంగా ఖర్చులు పెంచుకోకుండా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్లే మెటీరియల్, స్మార్ట్ టీవీలో విద్యుత్ సౌకర్యం కూడా అంగన్వాడీ కేంద్రాలలో కల్పిస్తున్నట్టు తెలియజేశారు. కాబట్టి అంగన్వాడీ టీచర్లు అందరూ పిల్లలని తప్పనిసరిగా నమోదు చేసి అంగన్వాడీ కేంద్రాలను ప్రగతి పథంలో తీసుకెళ్లాలని సూచించారు... ఈ కార్యక్రమంలో డి హబ్ కే ఓ ఆర్డినేటర్ రోజా, ప్రొటెక్షన్ అధికారి శ్రీనివాస్ , టీచర్లు గీత బాల, వనజ, రజనీ, ఉమ రాణి, సునీత లు పాల్గొన్నారు..

## డబ్బు కోసం మేనత్తను హతమార్చిన మేనల్లుడు అరెస్టు



**హనుమకొండ జూన్ 13(మనవార్త ప్రతినిధి):**మద్యానికి అలవాటు పడి,జల్సాలకు అవసమైన డబ్బు కొసం మేనత్తను అతిదారుణం హత్యచేసి ఒంటి మీద వున్న నగలను చోరీ చేసిన మేనల్లు ప్రణయ్ ని గీసుగొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు 18లక్షల విలువగల సుమారు 170గ్రాముల బంగారు, 34గ్రాముల వెండి అభరణాలతో పాటు పదివేల రూపాయల నగదు,ద్విచక్రవాహనం,ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకొవడం ప్రతిభ కబరిచన గీసుగొండ్ పోలీస్ స్టేషన్, టాస్క్ ఫోర్స్ అధికారులు పవన్ కుమార్, తదితర సిబ్బందిని డిసిపి అభినందించారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



**హనుమకొండ జూన్13(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను,జడ్పీ సీఈవో విద్యాలత,ఇతర శాఖల జిల్లా అధికారులు,తహసీల్దారులు,కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు,పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యక్తి మృతి..



**గంభీరావుపేట. జూన్ 13 మన వార్త ప్రతినిధి.**

ప్రేమానందం ఎస్సై....గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన వీర వేణి భూమలింగం( 50 ) అనే వ్యక్తి జగదాంబ తండా సమీపాన ఈరోజు అనగా శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో చనిపోయి ఉన్నాడు. నిన్నటి రోజు అనగా గురువారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఇంటి నుండి వెళ్ళాడు. భూమలింగం కోసం రాత్రంతా వెతికిన ఆచూకీ దొరకలేదు. మరుసటి రోజు శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో భూమలింగం జగదాంబ తండ సమీపాన కిందపడి చనిపోయి ఉన్నట్టు దారి వెంట వెళ్లే వ్యక్తి గుర్తించాడు. వెంటనే వారి బంధువులకు సమాచారం అందించారు. బంధువులు అక్కడికి వెళ్లి పరిశీలించగా భూమలింగం మృతి చెంది ఉన్నాడు. వారి బంధువులు మాకు సమాచారం అందివ్వగా అక్కడికి వెళ్లి పరిశీలించాం. భూమలింగం ఈమధ్య మద్యానికి బానిసైనట్టు వారి బంధువులు ఫిర్యాదు చేశారు. మద్యం మత్తులో కిందపడి చనిపోయినట్టు భూమలింగం బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినప్పటికీ భూమలింగం ది అనుమానస్పద మరణంగా భావించి పోస్టుమార్టంకు సిరిసిల్లకు తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉంది.

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా చాహాత్ బాజ్ పాయి



**వరంగల్ జూన్ 13(మనవార్త ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా చాహత్ బాజ్పాయ్ నీ ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు ఆమె శుక్రవారం బల్దియా ప్రదాన కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు.ప్రజల సమస్యలు సత్వర పరిష్కారానికి అందరి సహకారం తో బల్దియా సేవలు మరింత ముందుకు తీసుకువెల్టానన్నారు.ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు,అధికారులు,ఉద్యోగులు నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన అశ్వని తానాజీ వాకడే ను జాయింట్ కలెక్టర్ గా బదిలీ చేసారు.

## విద్యుత్తు షాక్ తో పాడి గేద మృతి..



**జమ్మికుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందింది.జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల ధర్మారం రెండవ వార్డులో మారపెల్లి పద్మ పాడి గేద ప్రమాదవశాత్తు కరెంట్ పోలుకు కరెంటు సర్క్యూట్ కావడంతో గేద అక్కడికక్కడే మృతి చెందింది.మారపెల్లి పద్మ సంబంధిత అధికారులకు తెలిపారు.

## ప్రైవేటు ఫైనాన్స్ బ్యాంకుల వేధింపులు



**-నిరుపేద మహిళల ఆత్మ అభిమానం పై దెబ్బ..**

**-స్కూల్ ఫీజులు బుక్స్ కొనే సమయం నాలుగు నెలల కాల వ్యవధిన బాధితులు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 13 (మన వార్తా ప్రతినిధి)**

శుక్రవారం 13వ తారీకున రామవరం వీఎంఏ గ్రౌండ్ నందు ప్రైవేట్ బ్యాంకులు వారు ఇబ్బంది పెడుతున్న మహిళా సోదరీమణుల సమావేశంలిరామవరంలో ఏడువార్డులు పరిధిలో ఉన్న మహిళలని ఇబ్బంది పెడుతున్న బందన బ్యాంక్ షేర్ముల బ్యాంక్ అన్నపూర్ణ బ్యాంక్ బిఆర్ఎల్ బ్యాంక్ డబల్ ఎక్స్ ఎల్ బ్యాంక్ యూనిటీ బ్యాంక్ తిరుమల బ్యాంక్ లు వారు వారాల లోన్లు ఇచ్చి మహిళలని లోన్లు వసూలు చేసే క్రమంలో మహిళలని చూడకుండా ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ వీడియోలు తీస్తూ అసభ్యకర పదజాలాలతో దూషిస్తున్న ఈ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని గౌరవ జిల్లా కలెక్టర్ గారిని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు మరియు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య గౌరవ జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు లోన్లు పేరుతో మొదటి గానే ఇన్సూరెన్స్ పేరుతో 3000కమిషన్ పేరుతో 2000 వసూలు చేస్తూ ఇబ్బందులు పెడుతున్న ఈ ప్రైవేటు బ్యాంకులపై తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఉక్కు పాద మోపాలని ప్రభుత్వాన్ని కోరారు మహిళల పట్ల సభ్యంగా ప్రవర్తిస్తే ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని కోరారు వారు పెట్టే ఇబ్బందులు తాళ్ళ లేక ఈ మధ్యకాలంలోనే ఒక మహిళ ఉరి వేసుకున్న సంగతి మరవకముందే ఈ ప్రవెటు బ్యాంకుల రికవరీ చేసేగుమస్తాలు ఆగడాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు భూక్య శ్రీనివాస్ అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్ కనుకుంట్ల శ్రీనివాస్ లిసనపవీరభద్రం మహిళా సమైక్య నాయకురాలు ధార లక్ష్మి అన్నపూర్ణ సుభద్ర సుగుణ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే పేదరిక నిర్మూలనసాధ్యం.తలకొండపల్లి ఎంఈఓ చాంప్లా నాయక్, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి




**జూన్ 13 మన వార్తా ప్రతినిధి**

వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందజేసిన ఎంఈఓ చాంప్ల నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి.విద్యతోనే పేదరిక నిర్మూలనసాధ్యమవుతుందని ఎవరైనాఏదైనాసాధించాలనుకుంటే అది చదువుతోన మాత్రమే సాధ్యమవుతుందని తలకొండపల్లి ఎంఈఓ చాంప్లా నాయక్ అన్నారు. నిన్నటి నుండి ప్రభుత్వ పాఠశాలలో బడులు తెరుచు కున్న సందర్భంలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను ఎంఈఓ స్థానిక నాయకుల తో కలిసి అందజేశారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు పాఠశాల తరగతిగదులుతెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు పెట్టిన ప్రత్యేకదృష్టికినిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చాంప్లా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ముజీబూర్ రహమాన్, మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాసమూర్తి, మల్లి కేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు, ఎం . ఏ. అజీజ్ పాఠశాల హెడ్మాస్టర్ నసీం సుల్తానా, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, ప్రైమర్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లావణ్య ఏఎంసీ చైర్మన్ షాహిన్ బేగం, నాయకులు టి కృష్ణయ్య గౌడ్, ఎండి అబ్బాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షిటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్



**హనుమకొండ జూన్13(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ పిఎస్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లందరినీ పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇస్తూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం భంగం కలిగించిన ఊరుకునేది లేదని, భూతగాదాలకు తల దూర్చవద్దని సరైన నడవడికతో ఉండాలని కౌన్సిలింగ్ ఇచ్చినారు కౌన్సిలింగ్ కి రాని రౌడీషీటర్ల పేర్లు ఐడెంటిఫై చేసుకొని మరోకసారి కౌన్సెలింగ్ ఇస్తామని సీఐ తెలిపినారు

## జిల్లాలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం, నాగర్ కర్నూలు జిల్లా డిఇఓ.రమేష్ కుమార్



**జూన్ 13 మన వార్తా ప్రతినిధి**


ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 8వ రోజు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలల్లో నూతనంగా ఒకటో తరగతిలో నమోదైన దాదాపుగా 4000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని విజయవంతం నిర్వర్తించడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.జిల్లావ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలకు వచ్చిన చిన్నారులతో మండలవిద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా పండగ వాతావరణం జరిగిందని తెలిపారు.ఉపాధ్యాయులుతమఒడిలో చిన్నారులను కూర్చోబెట్టి అక్షరాలు దిద్దించే కార్యక్రమాలను విరివిగా నిర్వహించారని తెలిపారు.అంగన్వాడీల నుండి 5000 మంది చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలకు రానున్నరని బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడిలో చేర్చే కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

## ఎల్లా పూర్ ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో రాథోడ్ రమేష్



**హసన్ పర్తి జూన్13(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని 65 డివిజన్ ఎల్లాపూర్ లో గల ప్రభుత్వ భూములు అనగా సర్వే నంబర్ 246 లో గల చేపల ఉత్పత్తి కేంద్రానికి సంబంధించిన గోదాము కలిగిరి బంగ్లా హౌస్ లు చేపల బావి దీనికి సంబంధించి మంద రాజయ్య జెసిబి లతో కూల్చిన శిధిలాలను కూడా చూసిన ఆర్డీవో దీనికి సంబంధించిన విషయాలను గ్రామస్తులు పూర్తిస్థాయిలో వివరించారు మరియు సర్వే నెంబర్.316 అంగడి స్థలం లో గల పశు వైద్యశాల డాక్టర్ శారద కూడా ఆర్డీవో వివరాలు తెలుసుకోవడం అంగడి స్థలం మొత్తం పరిశీలించడం జరిగింది పూర్తి వివరాలను మండల సర్వే సుజాత యంఆర్ఐ ఫజిల్ సర్వే వివరాలు తెలియజేయాలని ఆర్డీవో ఆదేశించారు తెలుసుకొని త్వరలోనే.హద్దులు ప్రకటించే అవకాశం ఉందని పేర్కొన్నారు ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా గ్రామస్తులతో పాటు అధికారులను కూడా పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ పరిశీలనలో గ్రామస్తులు అన్ని పార్టీల అన్ని సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్, సిపిఐ నాయకులు మోతిలింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నేదునూరి సునీల్ భాష బోయిన కుమారస్వామి బన్నీ బిజెపి నాయకులు గోపన బొయిన రవీందర్ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు దోమల శ్రీనివాస్. అంబేద్కర్ సంఘ నాయకులు రేణు కుంట్లచిరంజీవి వీరబోయిన తిరుపతి గోపరాజు కుమార్ స్వామి.మహిళ నాయకులు పాల్గొన్నారు.

## రూ 10 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఫోర్ లైన్ రోడ్డుగా మారనున్న కొత్తగూడెం- హేమచంద్రపురం బైపాస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 13( మన వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడిన సందర్భంగా తొలి అడుగు కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి హేమచంద్రపురం మీదుగా ఇల్లందు వెళ్లనున్న బైపాస్ రోడ్డుని సెంట్రల్ లైటింగ్ తో ఫోర్ లైన్ రోడ్డుగా ప్రతిపాదిస్తూ కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సింగరేణి ద్వారా సీఎస్ఆర్ ఫండ్స్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతోకాలంగా కొత్తగూడెం నుంచి హేమచంద్రపురం వెళ్లే మార్గం రోడ్లు అద్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఈ బైపాస్ రోడ్డుపై ప్రచురితమైన ఎన్నో వార్తా కథనాలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పందిస్తూ నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ కి లేఖను రాశారు. ఈ క్రమంలోనే ఇటీవల కొత్తగూడెం కార్పొరేషన్ గా అప్గ్రేడ్ అవడంతో అభివృద్ధి పనులను వేగవంతం చేసే దిశగా ఎమ్మెల్యే సాంబశివరావు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగానే తొలిమెట్టు కొత్తగూడెం నుంచి హేమచంద్రపురం మీదుగా ఇల్లందు వెళ్లే బైపాస్ రోడ్డు వైపు పడింది. ఈ బైపాస్ రోడ్డుని సెంట్రల్ డివైడర్స్, లైటింగ్ తో ఫోర్ లైన్ రోడ్డుగా ప్రతిపాదిస్తూ సింగరేణి సంస్థ నుంచి 10 కోట్ల రూపాయలు సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ ఎమ్మెల్యే సాంబశివరావు లేఖను రాశారు. త్వరలోనే ఈ బైపాస్ రోడ్డు అత్యద్భుతంగా రూపు దాల్చి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతుందని కొత్తగూడెం ప్రజలు ఆశిస్తున్నారు.

## సంక్షేమ పథకాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలి



**-బిబికరీంపేట గ్రామశాఖ అధ్యక్షుడు: ఎగ్గని రమేష్...**

**శంకరపట్నం:జూన్13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కరీంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగ్గని రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గడిచిన 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని వివరించారు.గడిచిన 10 ఏండ్లలో ఒక్క రేషన్ కార్డు,ఒక ఇల్లు నిర్మించి ఇవ్వని గత ప్రభుత్వాలలో పనిచేసిన కొందరు విమర్శించడం మానుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే కొంతమంది జీర్ణించుకుంటలేరని విమర్శించారు. ఉచిత కరెంటు,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,500 కే గ్యాస్ సిలిండర్,ఉచిత సన్న బియ్యం,రైతులకు 500 బోనస్, ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేస్తుందని వివరించారు.సన్న ఇసుక స్లాట్ బుక్ అవడం లేదని తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారు నిజాలు తెలుసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నేటి నుండి సన్న ఇసుక సరఫరా చేస్తున్నారని,ఇందుకు హౌసింగ్ ఏఈ మరియు పంచాయతీ కార్యదర్శులను సంప్రదిస్తే టోకెన్ లు అందిస్తారని,చల్లూర్,ఇప్పలపల్లి ఇసుక రీచులలో ట్రాక్టర్ తీసుకవెళ్లి నేరుగా ఇసుక తీసుకచ్చుకోవచ్చని వెల్లడించారు.ఈ అవకాశాన్ని ఇందిరమ్మ లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చిన్న శంకరంపేట జూన్ 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మకం అనికాంగ్రెస్ నాయకులు అన్నారు.గత 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా రాలేదని , ఇప్పుడు పేదల సొంతింటి కళ నెరవేరుతుంది అని వారి కళ్లలో ఆనందం చూస్తే గ్రామ అధ్యక్షుడిగా గర్వంగా ఉందని అన్నారు.దీనికి సహకరించిన ముఖ్యమంత్రి గారికి స్థానిక ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ గారికి ధరిపల్లి ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కార్యకర్తలదరం సన్న బియ్యం పంపిణీ పరిశీలించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి టి .మల్లేశం జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్,సిద్దిరం రెడ్డి, పెంట రెడ్డి, రామయ్య, కొమురయ్య,ఉప్పరి కిష్టయ్య,రాజు,మహేష్,శ్రీకాంత్,అంజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ప్రాంతం నుండి 6 మంది విద్యార్థులు నేషనల్

### మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ జాతీయ ప్రాతిభ నిధి పరీక్షలో ఎంపిక




**జూన్ 13 మన వార్తా ప్రతినిధి**
నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో కల్వకుర్తి ప్రాంతానికిచెందిన6మందివిద్యార్థులువిజయవంతంగా ఎంపికయ్యారు. ఈ పరీక్ష భారత ప్రభుత్వం నిర్వహించే ప్రెస్టీజియస్ జాతీయ స్థాయి పరీక్షగా ప్రసిద్ధి చెందింది. గ్రామీణ విద్యను అభివృద్ధి చేయడమే ఈ పరీక్ష ప్రధాన ఉద్దేశ్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది.ఈ పరీక్షలో ఎంపికైన ప్రతి విద్యార్థికి నాలుగు సంవత్సరాల పాటు మొత్తంగా 48,000 స్కాలర్‌షిప్ మంజూరు చేయబడుతుంది. గత 7 సంవత్సరాలుగా యూత్ ఫర్ సేవా కల్వకుర్తి శాఖ, విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎన్.ఎం.ఎం.ఎస్. పాఠ్యసామగ్రి మరియు మార్గదర్శకంతో సహాయం అందిస్తోంది.ఈ సంవత్సరం కల్వకుర్తి ప్రాంతం నుండి ఎంపికైన విద్యార్థుల వివరాలుజెడ్‌పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాల, కల్వకుర్తి నుండియాస్మిన్ బేగం.వడల నిఖిత.సంగిశెట్టి ప్రశాంతి.బండి పూజ.కొమ్ముయమిని.జెడ్‌పిహెచ్‌ఎస్ తాండ్ర పాఠశాల నుండిటి. జగదీశ్వర్.ఈ గొప్ప విజయానికి కారణమైనవిద్యార్థులకు,ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మరియు వాలంటీర్లకు యూత్ ఫర్ సేవ కల్వకుర్తి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతుంది.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించండి



**ఇల్లంతకుంట జూన్13(మన వార్త ప్రతినిధి)**
**ఇల్లంతకుంట :**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని కంది కట్కూర్ (ఎస్సి కాలనీ )మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. 1వ తరగతిలో 10మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన రాఘవేంద్ర హాస్పిటల్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్, పాయింట్స్ ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బద్దం రవీందర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు పావని, అనువోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, మాజీ ఎంపిటిసీ యాస తిరుపతి, విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేక ఉపాధ్యాయుడు మృతి...



**వాజేడు జూన్ 13 మానవార్త**
పేరూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో డ్యూటీ సమయంలో డాక్టర్ లేకపోవడంతో ఉపాధ్యాయుడు మృతి చెందరు.ఖమ్మం జిల్లా చెందిన నల్గొండ రాజేంధ్రప్రసాద్ ( 55 ) అను టీచర్ పేరూరు ఎఎచ్ఎస్ పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు.గత కొంత కాలంగా లివర్ ఆరోగ్య సమస్యతో బాధపడేవారు.గత వారం రోజుల క్రితం పేరూరు హాస్టల్ బాత్ రూమ్ లో జరిపాడి చేయి ఇరిగింది.శుక్రవారం మధ్యాహ్నం ఒకటి గంట సమయంలో అనారోగ్య సమస్యతో పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి నల్గొండ రాజేంధ్రప్రసాద్ ను తీసుకెళ్లడంతో ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడంతో సిబ్బంది 108 అంబులెన్సు ను రప్పించి అందులో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి వెళ్తు అంబులెన్సు లో మార్గ మధ్యలో చనిపోయారు.పేరూరు ఆసుపత్రికి ప్రతి రోజు డాక్టర్ రావడం లేదని,ఆసుపత్రి లో డాక్టర్ ఉంటే ఉపాధ్యాయుడు చనిపోయేవారు కాదని స్థానిక ప్రజలు తెలిపారు.పేరూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఎప్పుడు వస్తారో తెలియదాని సిబ్బంది తెలుపుతూన్నరాని పేరూరు స్థానిక ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య అధికారి స్పందించి డాక్టర్ పై తాగు చర్యలు తీసుకొని ఆసుపత్రిలో విధుల సమయంలో డాక్టర్ ఉండేటట్లు చేయాలనీ పేరూరు ఆసుపత్రి పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

## అమరవీరుల స్తూపం వద్ద క్యాండిల్స్ ప్రదర్శన



**గంభీరావుపేట. జూన్ 13 మన వార్త ప్రతినిధి.**
నిన్నటి రోజున అహ్మదాబాద్ లో జరిగినటువంటి విమాన ప్రమాదంలో మరణించిన వారందరి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఈ రోజు గంభీరావుపేట లోని వివిధ పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు అందరూ కలిసి ఘన నివాళులర్పించడం జరిగినది అంబేద్కర్ విగ్రహం నుండి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు క్యాండిల్ల ప్రదర్శన చేసి దుర్మరణం చెందిన వారందరి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఘన నివాళులర్పించడం జరిగినది

## ఘనంగా జెండా ఆవిష్కరణ చేసుకోవాలి




**ఇల్లంతకుంట జూన్ 13( మన వార్త ప్రతినిధి ):**
జులై 7వ తేదీన జరిగే 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా గెద్దెల వద్ద వచ్చేనెల 7వరకు నిర్మించుకొని ఆవిర్భావ దినోత్సవానికి అందరూ సిద్దంగా ఉండాలని సిరిసిల్ల జిల్లా ఇంచార్జి పుట్ట రవి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కానపురం లక్ష్మణ్, చంద్రమౌళి, గుండేటి రాజు, వెంకటేష్, శంకర్, రవి, రజినీకాంత్, సీనియర్ నాయకులు పసుల వెంకన్న, భూమయ్య, రమేష్, నర్సయ్య, ప్రశాంత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ. 5000/- వేల ఆర్థిక సహాయం అందజేత



**జూన్ 13 మన వార్తా ప్రతినిధి**
కడ్తాల్ మండలం గడ్డమీద తండా కు చెందిన జర్పుల దేవా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కడ్తాల్ మండల బి ఆర్ఎస్ శ్రేణులు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం దేవా కుటుంబ సభ్యులకు రూ. 5, వేల ఆర్థిక సహాయం అందించి చేయూత అందించారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున దేవా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరి వెంట గడ్డమీద తండా, గాన్గుమర్ల తాండ మాజీ ఉపసర్పంచ్ లు రమణ, పాండు నాయక్, నాయకులు జగన్, సేవ్య నాయక్, బిక్య, లక్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకి మంత్రినీ నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**
**హనుమకొండ కె యు జూన్ 13(మనవార్త ప్రతినిధి):**తెలంగాణా రాష్ట్రములో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు శుక్రవారం రోజున కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ దగ్గర మీడియా సమావేశంలో పాల్గొని మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రములో విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేస్తుందని అన్నారు ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రినీ కేటాయించాకోపోవడంతోనే సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల పక్షాన లేదని తేలిపోయిందనీ అన్నారు ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు పై చదువులకు వెళ్లాలంటే ఇతర కోర్స్ లు పూర్తి చేసి పాస్ అయినా విద్యార్థులకు ప్రైవేట్ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ నీ విద్యార్థులకు ఇవ్వడం లేదని అందువల్ల విద్యార్థులు పై చదువులకు పోవడం లేదని అన్నారు అదేవిదంగా జిల్లాలో జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలను బోలోపేతం చేయడం లేదని అన్నారు జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులనుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాకపోవడం చాలా బాధాకరం అని అన్నారు జిల్లాలో బ్రాంచీలు ఓపెన్ చేస్తు అధిక ఫీజులు వసులు చేస్తున్న విద్యాసంస్థల ముందే ఆందోళన చేపడుతాం అని మంద నరేష్ అన్నారు పరిమిషన్ లేని విద్యాసంస్థల మూసి వేసి విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఉండాలని లేకపోతే మాత్రం జిల్లాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో ఏభి ఎస్ ఎఫ్ నాయకులు నందు కిరణ్ గోవింద్ సమ్మయ్య సూర్య సాయి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం..



**జమ్మికుంట, జూన్ 13( మన వార్త ప్రతినిధి):**
అక్షరాభ్యాసం కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని బాలుర, బాలికల పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి మంతెని హేమలత చిన్న పిల్లలకు ఓంకారం తో అక్షరాభ్యాసం చేయించారు.ఈ రోజు చాల మంచి రోజు ఈ రోజున నుండి భవిషత్తు ప్రారంభం అవుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ శుభ ప్రదమైన రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి వారి భవిష్యత్తుకు విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి పునాది వేయడం సంతోషకరంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ తో పాటు బాలికల పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం సతీష్, బాలికల ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు విజయ, సరిత మరియు పట్టణ మహిళా అధ్యక్షురాలు రేణుక ఉపాధ్యాయులు అంగన్‌వాడీ పిల్లలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల,ఉద్యమ కళాకారుల హామీలను తొందరగా పరిష్కరించాలని రాజన్నకు పూజలు రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి...



**వేములవాడ జూన్ 13 (మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్ )**
తేదీ:- 11ь6-2025 బుధవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టి యు ఎఫ్ కళాకారుల విభాగం పక్షాన దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి కోడెమొక్కులను చెల్లించడం జరిగినది.తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాఎం చీమ శ్రీనివాసరావు పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ఉద్యమకారుల ఉద్యమ కళాకారులకు హామీ ఇచ్చిన అంశాన్ని ముఖ్యమంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి సత్వరమే పరిష్కరణ దిశగా అడుగులు వేయాలని, మరియు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి రావాలని కోరుతూశ్రీ రాజరాజేశ్వరస్వామివారికిమొక్కులు, ఉద్యమకారులు చెల్లించనైనదని అన్నారు.కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కళాబంధువుగా మారాలని కోరుచున్నామని ఈనెల 14,15 తేదీలలో జరుగు మహా చండీయాగం కరీంనగర్ తపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయమునకు 33 జిల్లాల కళాకారుల ప్రతినిధులందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి,ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, ఉద్యమ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, డాన్స్ మాస్టర్ గంగ శ్రీకాంత్, కళాకారులు మిద్దె వినీత్, వెదిరే రవి,మామిండ్ల సత్తయ్య, ఎర్ర రవిరాజు,బండ రాయమల్లు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మకాలపై కళ్ళు మూసుకున్నారా




- **భోజనం హోటళ్లలో జోరుగా మద్యం అమ్మకాలు.**
- **ఆబ్కారీ శాఖ మంత్రి జిల్లాలోనే ఎదేచ్ఛగా అక్రమ దందా.**
- **హద్దు మీరుతున్న మందుబాబుల వీరంగాలు.**
- **చోద్యం చూస్తున్న అబ్కారీ శాఖ అధికారులు.**
- **ఎక్సైజ్ అధికారుల తీరుపై రాచాల ఫైర్.**

**వనపర్తి జిల్లా ప్రతినిధి,జూన్13(మన వార్త)**
వనపర్తి జిల్లాలో భోజనం హోటళ్లలో చట్ట విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్న కూడా కళ్ళు మూసుకొని చోద్యం చూస్తున్నారా? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఎక్సైజ్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈమేరకు శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ కలిసి అక్రమ మద్యం అమ్మకాలపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భోజనం పేరుతో హోటళ్లు నడుపుతున్న కొందరు గుట్టు చప్పుడు కాకుండా మద్యం అమ్మకాలను అక్రమంగా నిర్వహిస్తున్నారని,కట్టడి చేసి కఠిన చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. స్వయంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఈ విధంగా అక్రమ మద్యం అమ్మకాలు భోజన హోటళ్లలో జరుగుతుంటే మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. హోటళ్లలో అక్రమ మద్యం దందా కొనసాగుతుండటంతో మహిళలు,సాధారణ పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాల వల్ల మందుబాబులు తాగిన మైకంలో వీరంగం సృష్టించిన సంఘటనలు కూడా జిల్లాలో ఇప్పోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.మహిళలు భోజనం చేయడానికి హోటళ్లకు వెళ్లాలంటే జంకుతున్నారని, ఈ తతంగం జిల్లాలో కొనసాగుతున్న విషయం అధికారులకు తెలిసిన కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్ తదితరులు పాల్గొన్నారు.